Online web IM for Yahoo, Google Talk,MSN, AOL, ICQ

# ఈనాడు

THE HEART AND SOUL OF ANDHRA PRADESH

SAMEERA HOMES PRIVATE LTD

Thursday , April 17, 2008 6:9 hrs IST





us2ap.com
ఆఫర్ కేవలం ఎన్ఆర్ఐలకు
CHITRAMALA-FILMS-PIX
SAVE ANDHRA PRADESH
TeluguMarriages.Com

His mother's funeral expenses
ANDHRACOUPLE.COM
Your future home @ Vizag
CineGoer.com
Sparkrill International School Spark the fire of learning
Top Movies
SRR Projects Pvt. Ltd
VUDA APPROVED PLOTS @ VISAKHAPATNAM
R V Nirmaan Pvt Ltd RVNirmaan.com

## లండన్‌లో అంబరాన్ని తాకిన 'సర్వధారి' ఉగాది





లండన్‌లోని తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్(తాల్) ఆధ్వర్యంలో జరిగిన సర్వధారి ఉగాది వేడుకలకు విశేషస్పందన లభించింది. ఉగాది సందర్భంగా జరిగిన వేడుకలు అంబరాన్ని తాకాయి. మొదటగా శరణ్య ఆలపించిన భక్తిగీతంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం తెలుగుదనం ఉట్టిపడేలా భరతనాట్యం,కూచిపూడి, జానపద, సినీసంగీత నృత్యాలను అభినయించారు.

### ప్రత్యేక ఆకర్షణగా దేశభక్తి నృత్యం

చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి ప్రధానాంశంగా 'భజే సర్గం హర్ తరఫ్‌సే' నృత్యం వేడుకలను ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సమకాలీన రాజకీయవాతావరణాన్ని అద్దం పట్టేలా ప్రదర్శితమైన వ్యంగ రూపకం 'గోల' సభికులపై నవ్వుల జల్లును కురిపించింది. ఈ కార్యక్ర

55K Profiles

STORIES

అమలైన నియమావళి
తొలిరోజే నియమావళి ఉల్లంఘన
అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ మల్లగుల్లాలు
రెండోరోజు కూలీపనిలో కేసీఆర్‌కు రూ.8లక్షలు
కాంగ్రెస్‌ను ఆదరించండి
మూడు స్థానాల్లోనే పోటీ
ఉప ఎన్నికల్లోనూ మాయా హవా
హైదరాబాద్‌కు మారిన మహానాడు
ఉప ఎన్నికల్లో పోటీ చేస్తాం: డీఎస్
'గజ'ఈతగాళ్లే!
పూరిగుడిసెలో రాహుల్
సోనియాకు కోర్టు నోటీసులు!
లీసెస్టర్‌లో గాంధీ కాంస్య విగ్రహం
కలిసి కృషి చేద్దాం
చిత్ర వార్తలు
కొత్తపల్లి, దండుల వాగ్వాదం
చీటికీ మాటికీ కుదరదు
భాగ్యనగర భూములకు స్పందన కరవు
ఉప ఎన్నికలు తెలంగాణకు రెఫరెండం కావు: మొయిలీ
ఖరీదైన కూలీ
1 నుంచి ప్రభుత్వ వైద్యుల సమ్మె
రద్దు ఇక లేనట్టే
అగ్రెంటినాపై అటా.. ఇటా!
మెట్రోరైళ్లే తీవ్రవాదుల లక్ష్యాలు
ఢిల్లీలోకి చైనా ఉగ్రవాదులు!

మాలకు కళ్యాణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.






తెలుగు నూతన సంవత్సరాది సర్వధారిని పురస్కరించుకొని తెలుగువారికి సంఘ అధ్యక్షుడు డా.రాములు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవిన్యూశాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మైక్ గేప్స్ పాల్గొన్నారు. సంస్థ చేపట్టిన కార్యక్రమాల గురించి డా.రాములు తన ప్రసంగంలో వివరించారు. అనంతరం ప్రసంగించిన ధర్మాన రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు. తెలుగు భాష గొప్పతనాన్ని, ఇంగ్లాండు అభివృద్ధిలో ప్రవాసుల పాత్రను మైక్ గేప్స్ ప్రసంగంలో పేర్కొన్నారు. తరువాత సంస్థ కార్యవర్గసభ్యులు రామానాయుడు, శ్రీధర్, మహేష్‌కుమార్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా రామానాయుడు సంపాదకత్వంలో వెలువడిన 'మా తెలుగు పత్రిక' ఉగాది ప్రత్యేక సంచికను విడుదల చేశారు. గూటాల కృష్ణమూర్తి రచించిన 'మా తెలుగుతల్లి టంగుటూరి సూర్యకుమారికి మల్లెపూదండ' పుస్తకాన్ని ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు.

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ ఏటా ప్రదానం చేసే లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డును ఆంధ్రప్రదేశ్‌లోని బాలలకు సేవ చేస్తున్న 'హీల్' సంస్థ అధ్యక్షుడు డా.కోనేరు ప్రసాద్‌కు ప్రదానం చేశారు. సాంస్కృతిక ప్రతిభ అవార్డును రాగసుధకి, సంగీతానికి గానూ విజయలక్ష్మికి ఇచ్చారు.

తరువాత గాయని విజయలక్ష్మి మూడుగంటల పాటు వివిధ సినీగీతాలను ఆలపించారు. ఆమెతో పాటు స్థానిక గాయకులు కల్యాణి, హరిలు కూడా గానం చేశారు. అనంతరం

BOOK EENADU CLASSIFIED ONLINE Click Here

DISTRICTS NEWS

ఆదిలాబాద్
అనంతపురం
చిత్తూరు
కడప
తూర్పుగోదావరి
గుంటూరు
హైదరాబాద్
కరీంనగర్
ఖమ్మం
కృష్ణ
కర్నూలు
మహబూబ్‌నగర్
మెదక్
నల్గొండ
నెల్లూరు
నిజామాబాద్
ప్రకాశం
రంగారెడ్డి
శ్రీకాకుళం
విజయనగరం
విజయవాడ
విశాఖపట్నం
వరంగల్
పశ్చిమగోదావరి

OTHER STATES

ఢిల్లీ
కర్ణాటక
మహారాష్ట్ర
ఒరిస్సా
తమిళనాడు

నిర్వాహకుల వందనసమర్పణతో వేడుకలకు తెరపడింది.




|| PREVIOUS || || BACK || TOP ||

**Solar Energy Charity**
Helping Relieve Poverty Though The Provision of Solar Energy. Join Us!
Public Service Ads by Google

Print This Page

గిన్నిస్‌లో చోటుకోసం కూచిపూడి నృత్యం!
అన్నాహజారేకు జిత్‌గిల్ అవార్డు
గుడ్డులో ఏముంది!
సాంబారులో పడి వ్యక్తి మృతి
అంగారక యాత్రకు కోతులు తయార్!
ఏనుగు పుస్తకావిష్కరణ
పెద్దపిల్లలకే.. దెబ్బలెక్కువ
ఫ్రాన్స్‌లో మత వివక్ష
చావుకూ ప్రణాళిక
టొరంటోలో ఉగాది సంబరాలు
న్యూజిలాండ్‌లో ఆటపాటలతో ఉగాదికి స్వాగతం
లండన్‌లో అంబరాన్ని తాకిన 'సర్వధారి' ఉగాది

Cartoon Archives

OPINION POLL
కాన్పూర్‌లో భారత్ ఘన విజయానికి కారణం...
- బౌలర్ల ప్రతిభ
- ధోనీ నాయకత్వం

vote Results

Copyright 2008 © Ushodaya Enterprises Pvt. Ltd., All Rights Reserved.
For Marketing enquiries contact Marketing@eenadu.net